మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు 8

# అంజన్న సేవలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ పట్టణంలోని అంబ భవాని దేవాలయ ప్రాంగణంలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి ఆల యంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గుండా మనోహర్, బాండేకర్ విశ్వనాథ్, విజయ్ కుమార్ పరాంకర్, లక్ష్మీనారాయణ పతంగి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో సలేశ్వరం కిటకిట



## చీమలదండులా శివయ్య సన్నిధికి తరలివచ్చిన భక్తజనం

**నాగర్‌కర్నూల్ (లింగాల), మేజర్ న్యూస్:** ఎత్తైన కొండల నుంచి జాలువారిన నీటిలో స్నానం చేసి లింగమయ్యను దర్శనం చేసుకుంటే పాపాలు హరించుకొని పోతాయని నమ్మకంతో నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దట్టమైన అడవిలో సలేశ్వర క్షేత్రంలో వెలిసిన లింగమయ్యను దర్శించుకోవడానికి శనివారం భక్తులు చీమలదండుల కదలి రావడంతో నల్లమల అడవి అంతా కిటకిటలాడాయి. అటు రాంపూర్ నుంచి ఇటు అప్పాయిపల్లి మీదుగా రెండు మార్గాలు భక్తులు రాత్రి నడక లో శివనామస్మరణ చేసుకుంటూ దర్శనానికి వెళ్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా రద్దీ అధికం కావడంతో ఉత్సవాల నిర్వహ ణలో ఉన్న చెంచులు సేవలందించడంలో చేతులెత్తేసే పరిస్థితులు తలెత్తాయి. దాంతో పోలీసులు రెండు దారులు ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించారు. పుల్లయ్యపల్లి, రాంపూర్ పెంటల వద్ద వాహనాలను పార్కింగ్ చేసి భక్తులను కొండలలో అనుమతిస్తున్నారు. భక్తుల వెంట తెచ్చుకున్న నీళ్ల మోకాలు కురువవరకే ఖాళీ అవుతుండడం తాగడానికి నీళ్ల కోసం అల్లాడిపోయారు. లీటర్ బాటిల్ వంద రూపాయలు పెట్టి భక్తులు కొనుగోలు చేశారు. కొండ దిగాక సలేశ్వరం కొండలలో చెట్ల వేర్ల నుంచి వచ్చే చల్లని రుచికరమైన నీటిని ఖాళీసీసాలలో నింపుకొని తమ దాహార్తిని తీర్చుకున్నారు. ఈ వేసవిలో హిమ నగరంలో ఉండేలా ఉన్న సలేశ్వరం క్షేత్రంలో పర్యాటకులు ఆ చల్లతనాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ లింగమయ్య దర్శనానికి ఒకటే దారి ఉండటంతో ఇరుపైన కొండలలో నడక సాగించారు. ఓం నమశ్శివాయ పంచాక్షరి నినాదాలను వెళ్తుండడంతో అడవి ప్రతిధ్వనిస్తున్నది. ప్రమాదపరితమైన లోయలోని లింగమయ్యను భక్తిశ్రద్ధతో దర్శించుకుంటే పాపపరిహారం కలుగుతుందని భక్తుల విశ్వాసం. అందుకే మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా వయోలింగ భేదం లేకుండా వస్తున్నాం లింగమయ్య అంటూ దైవదర్శనం చేసుకుని వెళ్తున్నాం లింగమయ్య అంటూ వచ్చిపోయే భక్తులతో అడవి తల్లి పులకరించి పోతున్నది. ఎత్తైన కొండలు ఎక్కుతూ లోతైన లోయలు దిగుతూ మిగతా 2లో









# విద్యారంగం అభివృద్ధికే నా తొలి ప్రాధాన్యత

## - ఎంఎల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి
## - ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు




**నాగర్‌కర్నూల్ రురల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని నెలికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి హాజరయ్యారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ఫేర్‌వెల్ వేడుకలు విద్యార్థుల మధ్య అనుబంధాన్ని పెంపొందించే అవకాశంగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు మంచి చదువు ద్వారా తల్లిదండ్రులు, గురువులకు గ్రామానికి పేరు తీసుకురావాలని చదువులో విద్యార్థుల కు తనవంతు సహాయ సహకారాన్ని అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు విద్య పైనే ఆధారపడి ఉంటుందని, విద్యతోనే మంచి జీవితం సృష్టించుకోవచ్చని పేర్కొన్నారు. గురువులు చెప్పే మాటలను ప్రామాణికంగా తీసుకుని ఆచరించాలని విద్యార్థులకు సూచించారు. వివిధ స్థాయిలో చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గోల్డ్, సిల్వర్ మెడల్స్ ను ఎంఎల్సీ ప్రదానం చేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

## - మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**నర్వ నేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం లోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచన విధానాన్ని అమలు పరుస్తూ నర్వ మండలంలోని సీపూర్ గ్రామంలో శనివారం రోజు ఐకెపి సెంటర్, మండల మహిళా సమాఖ్య,సీపూర్ గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం, ఎమ్మెల్యే డాక్టర్ వాకిటిశ్రీహరి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా డి ఆర్ డి ఏ పిడి మొయిలప్ప మాట్లాడుతూ మన నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 45 వడ్ల కొనుగోలు కేంద్రాలను చేపట్టడానికి కలెక్టర్ కేటాయించడం జరిగిందని, దానిలో భాగంగానే నర్వ మండలంలో సీపూర్ గ్రామంలో ఈరోజు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు సిపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మహిళా సంఘాల ద్వారా ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో



## భక్తులతో సలేశ్వరం కిటకిట

(మొదటి పేజీ తరువాయి)

రాళ్లు రప్పల మధ్య కాలినడకన వెళ్లి స్వామివారికి ఎదురుగా పైనుండి కిందికి పారే జాలపాతంతో నిండిన గుండం వద్ద స్నానం చేసి తడి బట్టలతో ఇరుకుగా ఉన్న మెట్ల గుండా పిల్ల పాపాలతో గంటల తరబడి ఓపికతో నిల్చోని దర్శనం చేసుకుంటున్నారు. రద్దీ అధికం కావడంతో లోయలో వృద్ధులు, మహిళలు, చిన్నారులు గంటల తరబడి వేచి ఉండగా కొన్ని సందర్భాలలో సొమ్మసిల్లి పడిపోయిన సంఘటనలు కూడా కనిపించాయి. లోయలో వైద్య సేవలు లేకపోవడంతో భక్తులు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెంచు పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఇచ్చి విభూతి అలంకరణ చేశారు. ఆలయం ప్రాంగణంలోని కళ్యాణ కట్ట వద్ద భక్తులు తలనీలాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రమాదాలు జరగకుండా జాలీలతో క్యూలైన్ ఏర్పాటు చేశారు. ఆలయం దారి పొడవునా ఎల్ఈడి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. లోయ ప్రాంతంలో దాతలు అన్నదానం, అంబలి కేంద్రాలు, పుచ్చకాయల వితరణ కల్పించారు. శనివారం పౌర్ణమి ఉండడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అర్ధరాత్రి వరకు పుణ్యస్నానాలు చేశారు. వరుసగా మూడు రోజులు పాటు సెలవులు ఉండటం వల్ల భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్తుండడంతో అభయారణ్యంలోని సలేశ్వర క్షేత్రం జనసంద్రమైంది. లింగమయ్యకు కుడివైపున మూడు అడుగుల వీరభద్రుడు వెలిశాడు. లోయలో దిగుతున్నప్పుడు భక్తులను రక్షించేందుకు కాలభైరవుడు వెలిశాడని చెంచులు అంటున్నారు. సలేశ్వరం క్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో సాహసంతో కూడిన దైవచింతన ప్రకృతి సౌందర్యం ముందు సాహసంగా అనిపించడం లేదని భక్తులు అంటున్నారు.

## విద్యారంగం అభివృద్ధికే నా తొలి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం విద్యార్థులు ఆకర్షణీయ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. అంజయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహమ్మద్ ఇర్ఫాన్, అధ్యాపకులు మదన్మోహన్, వనిత, ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం

### - పోషణలోపం నుంచి విముక్తం చేస్తామని ప్రతిజ్ఞ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం భగత్ సింగ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషణ మాసం సందర్భంగా గర్భిణీలు, పిల్లలు, బాలికలు మహిళలకు, ఆకుకూరలతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంల సూపర్వైజర్ సత్యమ్మ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, బాలికలు సెనగలు అలచందలు గుడ్లు పల్లీలు బెల్లం కాయగూరలు ఆకుకూరలు పాలు గుడ్లు తీసుకోవడం ద్వారా పోషణ లోపంనుంచి విముక్తికావచ్చన్నారు. 'పోషణ లోపం నుంచి విముక్తం పొంది, ఆరోగ్యవంతులను చేసేందుకు సమిష్టి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ, ఏఎన్ఎం చంద్రమ్మ, ఆశా వర్కర్ శ్రీదేవి, ఆయా అలివేల పాల్గొన్నారు.

## నలుగురు విద్యార్థులు గురుకులంకు ఎంపిక



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధి లోని రాయికోడ్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి గురుకుల పాఠశాలల కోసం ప్రవేశ పరీక్షలు రాసిన వారిలో 4 గురు విద్యార్థులు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు రాయల్ హెన్నా తెలిపారు.గురుకులాల్లో చేసివెందుకు ఎంపికైన వారిలో లతిక, నవిత, అఖిల్, శ్రీహరిలు ఉన్నారని పేర్కొన్నారు. కష్టపడి చదివి గురుకులాల్లో సీటు సాధించినందుకు పిల్లలకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.ఇంకా విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితం లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి ఆశీస్సులు అందించారు. గురుకుల ఎంపిక కోసం విద్యార్థుల కు సహకారం అందించిన ఉపాధ్యాయులు రాధరాణి,నర్మధ,కవిత, వాలంటీర్లు నర్సింహా,వసీమ లను ఎంఈఓ రామకృష్ణ అభినందించారు.

## ఘనంగా కోదండ రామస్వామి రథోత్సవం : ఆలయానికి పోటెత్తిన భక్తులు



**నాగర్‌కర్నూల్ (లింగాల), మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో ఎంతో ప్రశస్థి గల శ్రీ కోదండ రామస్వామి పురాతన దేవాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభ వంగా వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శు క్రవారం అర్ధరాత్రి మొదలైన స్వామివారి రథోత్సవం కనుల పండువగా కొనసాగింది. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి రథోత్సవంలో ఏర్పాటు చేశారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథోత్సవం నిర్వహించారు. రథానికి పూలు, విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. రథోత్సవం సందర్భంగా ఆలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పురవీధుల గుండా సాగిన రథోత్సవానికి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవ కార్యక్రమం తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రథోత్సవాన్ని తిలకించి అప్పాయిపల్లి మార్గం గుండా సలేశ్వరానికి భక్తులు తరలి వెళ్లారు. శనివారం ఉదయం వరకు గ్రామ పురవీధుల గుండా సాగిన రథోత్సవం కార్యక్రమం శనివారం ఉదయం 8 గంటలకు ఆలయం వద్దకు చేరుకుంది. ఆలయ అర్చకులు రామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పూజారి పూజారి భాస్కర్ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

## పూలే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

### - పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూమయ్య



**పాలమూరు మేజర్ న్యూస్:** మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత కృషి చేయాలని పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ భూమయ్య అన్నారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లి ప్రభుత్వ బాలుర మేనేజ్మెంట్ కళాశాల వసతి గృహంలో ఏర్పాటు చేసిన "భారత రాజ్యాంగాన్ని రక్షించుకుం దాం "అంశంపై జరిగిన సెమినార్లో ముఖ్య వక్తగా డాక్టర్ భూమయ్య పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా లభించిన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం సూత్రాలకు విరుద్ధంగా పాలకులు వ్యవహరించడం సరైన కాదన్నారు. మను సంస్కృతిని తీసుకురావాలని ప్రయత్నం చేయడ దుర్మార్గమన్నారు. మాజీ ప్రధాని వాజ్పేయి ఉన్నప్పుడు భారత రాజ్యాంగాన్ని మార్చాలని కమిటీ వేస్తే తీవ్ర వ్యతిరేకత రావడంతో విరమించుకుందని గుర్తు చేశారు. నేటి పాలకులు బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను, తీసివేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యుసి రిజర్వేషన్ తీసుకురావడం వలన,ఎస్సీ ఎస్టీల, బీసీలకు, ఎక్కువ మార్కులు వచ్చిన ఉద్యోగ అవకాశాలు రాలేకపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువతీ యువకులంతా రాజ్యాంగానికి కాపాడుకునేందుకు ముందుకు రావాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు అధ్యక్షతన జరిగిన సెమినార్లో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, హాస్టల్ హెచ్ డబ్ల్యు ఓ డాక్టర్ కృష్ణమోహన్, పాలమూరు యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు బత్తిని రాము, కెవిపిఎస్ నాయకులు మనోహర్, విద్యార్థులు, క్రాంతి, విల్సన్, సతీష్, రామ్ రాజ్, శ్రీకాంత్, ఆకాష్, పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మేకల సొంపల్లి గ్రామంలో శనివారం అంగన్వాడి సెంటర్ 1,2 లో అంగన్వాడి టీచర్ కే. సుజాత, పి స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ కే సుజాత,పి స్వప్న మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీ స్త్రీలు కు రక్తహీనతపై అవగాహన కల్పిస్తూ పోషక పదార్థాలు తీసుకోవాల్సిందే అన్నారు. గుడ్లు, పండ్లు, పాలు, ఆకుకూరలు ఇలాంటివి గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పనిసరి తీసుకోవాలని అన్నారు. తదుపరి మన చుట్టూ పక్కల మన ఇంట్లో పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రత ఉన్నప్పుడే మనమంతా ఆరోగ్యంగా ఉన్నట్టు అన్నారు. గర్భిణీలు ఆరోగ్యంపై వెయ్యి రోజుల ప్రాముఖ్యతను కచ్చితంగా అమలు చేయాలన్నారు. బరువు పెరుగుదల రెండు సంవత్సరాల లోపు వయసు గల పిల్లల సంరక్షణపై ఆరోగ్య సలహాలు, సూచనలు, పోషకాహార జాగ్రత్తలు పాటించాలన్నారు.

## ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కె.స్నిగ్ధా రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీకొండేటి ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన, మరియు శివలింగ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కె.స్నిగ్ధా రెడ్డి అనంతరం తీర్థప్రదార్థాలు స్వీకరించి నిర్వాహక కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టాన్న,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి,పాండు, సాయి తదితరులు హాజరయ్యారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

ఎదగాలని అన్నారు. సిపూర్ చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న రైతులు ఈ కేంద్రంలో వడ్లు అమ్ముకోవాలని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుంది గత వానకాలం నర్వ మండలానికి నాలుగు కోట్ల రూపాయలు బోనస్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కొత్త రేషన్ కార్డులు తప్పకుండా ఇవ్వాలని తాసిల్దార్ మల్లారెడ్డిని కోరారు. సిపూర్ గ్రామ మహిళలకు 186 మందికి ప్రతి నెల 5 లక్షల 52 వేల రూపాయలు ప్రభుత్వం కడుతుంది అని అన్నారు. మరియు సిపూర్ గ్రామానికి రెండు కోట్ల 70 లక్షల రుణమాఫీ అయిందని తెలిపారు. 29 రాష్ట్రాలలో ఎక్కడలేని విధంగా సన్న బియ్యం కార్యక్రమం చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అదేవిధంగా సీపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ కోరినట్టుగా పార్టీలకు అతీతంగా ఇల్లు లేని నిరుపేదలకు తప్పకుండా ఇల్లు ఇచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. సిపూరు గ్రామానికి ఒకటే బూతు ఉంది కాబట్టి 8 ఇందిరమ్మ ఇండ్లు కాకుండా 15 ఇండ్లు తప్పకుండా ఇస్తానని హామీ ఇచ్చారు. నర్వ మండలానికి వానకాలం సీజన్లో నాలుగు కోట్ల రూపాయలు బొనస్ రైతులకు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పుడు కూడా రైతులు మోసపోకుండా వడ్ల కొనుగోలు కేంద్రాల కు వచ్చి వడ్లను వేసి బోనస్ పొందగలరని కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ గ్రామానికి సంబంధించిన సిపూర్ కలవాల నడుమ ఉన్న వాగు వంతెన గురించి, సిసి రోడ్ల గురించి, స్కూల్ కాంపౌండ్ వాల్ గురించి, ఇంద్ర మా ఇంట్లో గురించి, గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే సుదర్శన్ గౌడ్ కోరినట్టుగా ఎమ్మెల్యే స్పందించి కోరినట్టు అన్ని పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాసరెడ్డి, డీకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జిల్లా నాయకుల కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఏ పిడి మొగులన్న, ఎమ్మార్వో మల్లారెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కవిత, మండల్ మహిళా కార్యదర్శి మల్లేశ్వరి, మహిళా సమైక్య కోశాధికారి సంతోష, ఏపిఎం వనిత కుమారి, సీసీ మాదేవప్ప, బుక్ కీపర్స్ గోపాల్, శేఖర్, కురుమన్న, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామా అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు నడిపి కురుమూర్తి గౌడ్, రాములు గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ,మహిళా, కిసాన్ సెల్,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, అధ్యక్షులు, కార్యకర్తలు మహిళా సంఘాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గావ్‌చలో బస్తీచలో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల భాజపా నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శనివారం రోజున జైశ్రీరామ్ కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు తలపెట్టిన గావ్ చలోబస్తీ చలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మరికల్ పట్టణ కేంద్రంలో ఎస్సీ కాలనీలో రాష్ట్ర ఓబిసి నాయకులు కేంచె శ్రీనివాసులు ముఖ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించి ప్రధానమంత్రి ప్రతి గ్రామానికి అందిస్తున్న పథకాల గురించి వివరించడం జరిగింది. అలానే పీఎం శ్రీ పథకంలో భాగంగా సెలెక్ట్ అయిన మరికల్ బాలుర హై స్కూల్ ను సందర్శించి అక్కడ కేంద్ర ప్రభుత్వ నిధులతో కొన్న లాప్టాప్ లు కంప్యూటర్లు గార్డెన్ తడితల్ల సామాను టీవీలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులు టెక్నికల్ విజ్ఞాన పరికరల ద్వారా అభివృద్ధి చెందాలనే ప్రతి ఒక్క పాఠశాలకు విజ్ఞాన పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్.మోహన్ రెడ్డి. శివకుమార్. రాజేష్. శ్రీరామ్. పోలేమోని రమేష్. వెంకటేష్.మహేష్. నిఖిల్. చెన్నయ్య. శ్రావణ్. రాఘవేంద్ర. వెంకటేష్. మహేష్ రవి. పాల్గొన్నారు.

## రామనామం మహాశక్తి వంతమైనది - హరి నారాయణ్ బట్టడ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సృష్టిలో రామ నామం మహా శక్తి వంత మైనదని ప్రతి ఒక్కరు హనుమాన్ చాలిసా పఠనం అలవర్చు కోవాలని మున్సిపల్ వైస్ చేర్మెన్ లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు మూల హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి డోలా రోహణ మహోత్సవంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు అంతకు ముందు నిర్వాహకులు స్వామి వారి మూల విరాట్ విగ్రహానికి మహా అభిషేకం చందన లేపనం హనుమాన్ చాలీసా పారాయణం నైవేద్యం సర్వ దర్శనం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు అర్చకులు శ్రీపతి రవితేజ ఆచార్య మూల హనుమాన్ భక్త బృందం పాల్గొన్నారు.

## గ్రూపు-1 పరీక్షల్లో సత్తా చాటిన సల్ల వీణను సన్మానించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** గ్రూపు-1 పరీక్షల్లో నారాయణపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ సల్ల శ్రీనివాస్-వసుంధరల కుమార్తె సల్ల వీణ ఇటీవల విడుదలైన గ్రూపు-1 ఫలితాల్లో 485.5 మార్కులను సాధించారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి... ఫౌండేషన్ సభ్యులతో కలిసి శనివారం వారి నివాసానికి తరలివెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్ గౌడ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్, గోపాల్, శివరాజ్, వంశీరెడ్డి, వీణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర స్థాయి ఎద్దులచే బండలాగు పోటీలు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఎద్దుల బండ లాగు పోటీలు నిర్వహించబడునని కారోనిర్వాహకులు తెలిపారు 14న సీనియర్ సైజు ఎద్దుల చే బల ప్రదర్శన 15న న్యూ క్యాటగిరి ఎద్దులచే బల ప్రదర్శన 16న పల్ల సైజు ఎద్దులచే బల ప్రదర్శన నిర్వహించబడునని కార్యనిర్వాహకులు తెలిపారు 17న టాక్టర్లచే రివర్స్ మండల స్థాయి పోటీలు నిర్వహించబడునని తెలిపారు.

# ఎస్ఎస్‌సి మూల్యాంకనం రేట్లు పెంచాలి

## - మూల్యాంకన కేంద్రం ముందు ఉపాధ్యాయ సంఘాల జేఏసీ మెరుపు ధర్నా




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి మూల్యాంకనం రేట్లు గత 8 ఏళ్లుగా పెంచకపోవడం వలన ఉపాధ్యాయులు పదవ తరగతి పరీక్ష పత్రాలను దిద్దడం కోసం ఆసక్తి చూపడం లేదని ఒక పరీక్ష పేపర్ కు కేవలం 10 రూపాయలు మాత్రమే ఇవ్వడం వల్ల ఉపాధ్యాయులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల దాకా స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొనడానికి ఆసక్తి చూపడం లేదని రకరకాల కారణాలు చూపి విధుల నుంచి తప్పుకుంటున్నారు .వెంటనే స్పాట్ వాల్యుయేషన్ రేట్లు పెంచాలని కోరుతూ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న మూల్యాంకన కేంద్రం ముందు శనివారం ఉదయం 8:30 నుండి 9:30 గంటల దాకా మెరుపు ధర్నా నిర్వహించి ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక (జాక్) ఆధ్వర్యంలో స్పాట్ కు హాజరైన ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. ఉపాధ్యాయులకు ప్రతి పేపర్ మూల్యాంకనానికి 10 రూపాయల నుండి 25 రూపాయలకు పెంచాలని, స్పెషల్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ఉపాధ్యాయులకు 250 రూపాయల నుండి 700 రూపాయలకు పెంచాలని,టిఏ,డీఏలు ఇవ్వాలని, నాలుగవ తరగతి ఉద్యోగులకు రోజంతా పనిచేస్తే కేవలం 83 రూపాయలు ఇవ్వడం దారుణమని, కనీసం 500 రూ.కు తగ్గకుండా ఇవ్వాలని, చీఫ్ ఎగ్జామినర్లకు వెయ్యి రూపాయలు ఇవ్వాలని, స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో కనీస వసతులు కల్పించాలని, పేపర్లు దిద్దడానికి కుర్చీ, టేబుల్ లు ఏర్పాటు చేయాలని, చిన్నపిల్లలు కూర్చునే డెస్క్ లపై కూర్చుని వాల్యుయేషన్ చేయడం తీవ్ర ఇబ్బందిగా ఉందని ఉపాధ్యాయులు వాపోయారు.ధర్నా కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు యుటిఎఫ్ రవికుమార్, ఎన్ వెంకటేష్‌బీ టి పి ఆర్ టి యు శ్యాంబాబు, ఎస్ టి యు వెంకటేష్, డిటిఎఫ్ రవీందర్ గౌడ్, టి పి టి ఎఫ్ మహమూద్, టి టి యు జుర్రు నారాయణ, ఎస్ ఎల్ టి ఏ సురేంద్రనాథ్, ఆర్ యు పి పి శ్రీరాములు, టి ఎస్ టి యు సతీష్,టి యు టి ఎఫ్ గోపి శంకర్, టి ఆర్ టి ఎఫ్ రామ్ రెడ్డి, మురళి, ఏ పి యు టి ఏ రఫీక్, బి టి ఎఫ్, టీజీ యూఎస్ నాయకులతోపాటు మూల్యాంకన కేంద్రానికి హాజరైన వందలాది మంది ఉపాధ్యాయులు గేటు ముందు నిర్వహించిన ఆందోళనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగ అధికారి కమలాకర్ శర్మ కు వినతి పత్రం అందజేశారు.

## ప్రజలకు మరింత చేరువ కావాలి : ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కెంచె శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజలకు మరింత చేరువై రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురా వాలని ఓబీసీ మో ర్చా రాష్ట్ర నాయకులు కేంచె శ్రీనివాసు లు అన్నారు.శనివారం గావ్ ఛలో అభియాన్(పల్లెకు పోదాం) కార్యక్రమంలో భాగంగా మరికల్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను కలిసి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను పరిశీలించారు. పి ఎం శ్రీపథకం కింద ఎంపికైన మరికల్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యన భోజనం పరిశీలించి వడ్డించారు. విద్యాభివృద్ధికి నరేంద్రమోడీ ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. గ్రామంలోని పార్టీ ముఖ్యనా యకులు, బూత్ కమిటీల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పరిష్ఠ తకు కావలసిన అంశాలను వివరించారు.గ్రామంలోని సీనియర్ కార్యకర్తలను వారి వారి స్వగృహాలలో కలసి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసికున్నారు.ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు వేణు, రాజేష్ యాదవ్, శివ, చెన్నయ్య, రమేష్, మోహన్ రెడ్డి, శ్రీరామ్, వెంకటేష్, మహేష్ శెట్టి, శ్రవణ్, రవి, నిఖిల్, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీణను సన్మానించిన మిత్ర మండలి,భీష్మ రాజ్ ఫౌండేషన్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రూపు-1 పరీక్షల్లో నారాయణపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ సల్ల శ్రీనివాస్-వసుంధరల కుమార్తె సల్ల వీణ ఇటీవల విడుదలైన గ్రూపు-1 ఫలితాల్లో 485.5 మార్కులను సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు స్నేహ మిత్ర మండలి సభ్యులు,భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి శనివారం వారి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెనుక బడిన జిల్లా నుంచి గ్రూప్ 1లో సతా చాటడం గొప్ప విషయం అన్నారు.ప్రోత్సాహం లేక చాలా మంది మరుగున పడుతున్నారని అన్నారు.వారికి భీష్మ ఫౌండేషన్ చేయూత నిస్తుందని అన్నారు.స్నేహ మిత్ర మండలి అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ మిత్రుడు మిత్ర మండలి సభ్యులు శ్రీనివాస్ కూతురు గ్రూప్ 1లో సత్తా చాటడం మిత్ర మండలికి గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు సిద్ది వెంకట్ రాములు, దేగుల్ మడి మల్లేష్,వకిల్ ప్రశాంత్,హన్మంతు,వెంకటేష్, భీష్మ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్ గౌడ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్, గోపాల్, శివరాజ్, వంశీరెడ్డి, వీణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నూతన కొండేటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ధ్వజస్తంభం, శివలింగం, నవగ్రహాలు ప్రతిష్టాపన, కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ హాజరై దర్శించుకున్నారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థాన అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ధరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరూర్ గ్రామంలో హనుమాన్ జయంతి రోజున శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ధ్వజస్తంభ, శివలింగం నవగ్రహాలు ప్రతిష్టాపన చేయడం శుభ పరిణామమని, శ్రీ ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ జిల్లా ప్రజలపై ఉండాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు జమ్మన్న, ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మండల ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు, మునెప్ప, మల్దకల్, ఆంజనేయులు, ధరూర్ మండల నాయకులు వెంకటేష్, చింతరెవుల గోవిందు, గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, నాయకులు మీసాల కిష్టన్న, శాంతన్న, రాము, గోపాల్, మహానంది, ఆశన్న, వెంకటేష్, గొర్ల తిమ్మప్ప, వీరెష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE CUM JUDICAL MAGISTRATE OF FIRST CLASS : AT: MAHABUBNAGAR**

O.S No. 51 of 2025

Between:
Angadi Mahadevamma …..Plaintiff
And
Tahsildar, Urban Mahabubnagar District and others … Defendant

**NOTICE**

To,
To Whom so ever concerned ……. Respondent

Take the notice that the Plaintiff filed the above suit for declaration, declaring her as Legal heir and succession of deceased Late Shivaleela by the Plaintiff and the said suit is stands posted on 24/04/2025 before the above court, if anybody is having any objection or claims they may appear in person or through advocate, failing which the matter will be decided basing on the documents available on record.

"By the order of the Court"
**G KARTHIK** B.Tech.,LL.B,
Advocate, H.No.7-4-5/2,
Venkateshware colony, Mahabubnagar.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నాయకులు



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కందూరు, పెద్దమునగాల్ చెడ్ లలో శనివారం మండల, స్థానిక కాంగ్రెస్ నాయకులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, గుడిబండ ఎంపీటీసీ శకుంతల, కందూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, దామోదర్ రెడ్డి, బుచ్చన్న గౌడ్, రాములు, దేవన్న యాదవ్, ఆకుల శ్రీను, సత్తిరెడ్డి, వెంకట్ రాములు,గుడిబండ శ్రీను, విజయ్ లు పాల్గొన్నారు.

## మంత్రి నర్సింహయ్యకు డాక్టరేట్ ప్రధానం



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సింహయ్యకు ఇంగ్లాండ్ కు చెందిన కేం బ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ వారు గత 20 సంవత్సరాల నుండి మంత్రి నర్సింహయ్య చేస్తున్నటువంటి సేవలను గుర్తించి సోషల్ సర్వీస్ రంగంలో కేం బ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేసి గౌరవించారు. శనివారం న్యూఢిల్లీలోని సరోవర్ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సినీ నటులు డాక్టర్ రాహుల్ రాయ్, ప్రొఫెసర్ డాక్టర్ పాలేవర్, జస్టిస్ ప్రకాష్ చంద్ర బిశ్వాస్, డాక్టర్ తిరుపేష్ కెఆర్ పాండే, తదితరుల చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మంత్రి నర్సింహయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అనేక సామాజిక ఉద్యమ పోరాటాలతో పాటు కరోనా సమయంలో నిరంతరం సేవా కార్యక్రమాలు చేసినందుకు గతంలో 2014లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు, 2015లో దళిత రత్న అవార్డు, 2017లో స్ఫూర్తి రత్న అవార్డు, 2020లో కరోనా వారియర్స్ అవార్డు నేడు కేం బ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేసి గౌరవించడం నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. అంతేకాకుండా డాక్టరేట్ రావడం ద్వారా నాకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. నా జీవితం ఉన్నంతకాలం నా జాతి ప్రయోజనాల కోసం,దేశ ప్రజల శ్రేయస్సుకోసం నిరంతరం నా శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

## శ్రీ మర్రి చెట్టు బాల ఆంజనేయ స్వామి గుడికి లక్ష రూపాయల విరాళం ఇచ్చిన 22 వ వార్డు నాయకులు మెకానిక్ శ్రీను



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 22 వ వార్డు శ్వేతా నగర్ లోని శ్రీ మర్రి చెట్టు బాల ఆంజనేయ స్వామి ధ్వజస్థంబ మరియు నవగ్రహ ప్రతిష్ఠా మహోత్సవా కార్యక్రమంలో పాల్గొన్న 22వ వార్డు నాయకులు మెకానిక్ శ్రీను. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి నవగ్రహాల పూజ లో పాల్గొని అనంతరం ధ్వజస్తంభ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో కలిసి పాలుపంచుకోవడం జరిగింది. మెకానిక్ శ్రీనుని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మెకానిక్ శ్రీను శ్రీ మర్రిచెట్టు బాల ఆంజనేయ గుడికి 100000/- ఒక్క లక్ష రూపాయల విరాళం ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు.

## ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి - రాజ్ కుమార్ రెడ్డి

### - రూ.1.25 లక్షలతో ధ్వజస్తంభ ఏర్పాటు చేయించిన భీష్మరాజ్ ఫౌండేషన్





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్డులో ఉన్న ఉసిర్ల హనుమాన్ దేవాలయం ముందు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1.25 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉసిర్ల హనుమాన్ ఆలయం వద్ద ధ్వజస్తంభం లేదని గతకొన్ని రోజుల క్రితం నిర్వాహకులు తమను కలిసి విన్నవించారని తెలిపారు. రూ. 1.25 లక్షలతో నూతనంగా ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేయించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు సరాఫ్ నాగరాజు, కొన్నంగిరి హన్మంతు, లక్ష్మణ్, నారాయణ, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్ గౌడ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్, గోపాల్, శివరాజ్, వంశీరెడ్డిలతో పాటు హరికృష్ణ ప్రభూజీ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో చిన్నారుల తులాభారం

### - ఘనంగా జెట్టి హనుమాన్ జయంతి ఉత్సవాలు, లోక కళ్యాణ హోమం...అన్నదానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో మండలంలోని సుప్రసిద్ధ జాజాపూర్ జెట్టి హనుమాన్ జయంతి వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి 36 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈసారిభక్తులు వారీగా ఉమ్మడి రాష్ట్రం కర్ణాటక,మహారాష్ట్ర ల నుంచి భారీగా తరలి వచ్చారు.అందుకు తగ్గట్టుగానే నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ఈ సారి రికార్డు స్థాయిలో ఏకంగా 91మంది చిన్నారులకు కొందరు బంగారం(బెల్లం),కొందరు లడ్డు,నలుగురు చిన్నారులను నాణేల తో తులాభారం నిర్వహించి స్వామి వారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, అర్చన,ఆకుల పూజా,ప్రత్యేక పూజలు చేసి విశేష అలంకరణ చేశారు.అనంతరం లోక కల్యాణం కోసం 16 మంది జంటల దంపతులలో హోమం నిర్వహించారు.ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు అశేషంగా తరలివచ్చి స్వామి వారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం బారీ ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏ ఎస్సై బాల్ రాజ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



## సామాజిక న్యాయ సాధనకై నేడు బైక్ ర్యాలీ నీ జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** సామాజిక న్యాయ సాధనకై సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ పట్టణ కేంద్రంలో నేడు జరిగే బైక్ ర్యాలీలో కార్మికులు కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ కోరారు.కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్ల ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజ్ డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించి యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన కార్మిక కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రతకు తదితర హక్కులు ను కార్మిక వర్గం కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్లే దేశ సంపద సృష్టికర్తలంటూ కీర్తించడం దారుణమని విమర్శించారు. శ్రామిక వర్గ శ్రమను పాలకులు గుర్తించకపోవడం దారుణమని విమర్శించారు. ఫిబ్రవరి 1న మన ఆర్థిక శాఖ మంత్రి యూనియన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని ఆ బడ్జెట్ మొత్తం ధనవంతులకు బడా పారిశ్రామికవేత్తలకే దార దత్తం చేశారని అన్నారు.బొగ్గు విమానాయినం రైల్వే తదితర దేశ సంపదను మోడీ బడా బాబులకు దోచిపెడుతున్నారని విమర్శించారు.కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించాలని ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న పాలకవర్గం పెడచెవిన పెడుతుందని విమర్శించారు.నిత్యవసర ధరలు నేడు నింగికి అంటుతున్న తా రుణంలో కనీస వేతనం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.భారతదేశ పాలకవర్గం బడా బాబుల సేవలో మునిగి తేలుతుందని దీని నిరసిస్తూ మే 20 న జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జాతీయ సమ్మెను చేయబోతున్నామని తెలిపారు.

## అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి సందర్భంగా పల్లకి సేవ,శోభాయాత్ర







**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా పార్థసారథి టెంపుల్ నుండి కొండేటి ఆంజనేయస్వామి దేవాలయం వరకు హనుమంతుని విగ్రహ పల్లకి సేవ పురవీధులగుండా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. కాషాయ జెండాలు పట్టుకొని, మహిళలు కళాశాలతో గ్రామ ప్రజలందరూ భజనలతో ఘనంగా కొండేటి హనుమన్న శోభాయాత్ర, ద్వజస్తంభ ప్రతిష్ట హనుమాన్ పల్లకి సేవ, శోభాయాత్ర పార్థసారథి దేవాలయం నుండి మొదలుకొని బైపాస్ రోడ్డు మీదుగా కొండేటి హనుమన్న దేవాలయం వరకు శోభాయామానంగా కొనసాగింది. అనంతరం వినాయకుని ప్రతిష్ట, శివలింగ ప్రతిష్ట, నవగ్రహాల ప్రతిష్ట, నాగదేవతల ప్రతిష్ట,హోమము నిర్వహించి, ధ్వజస్తంభ ప్రతిష్ట, రథోత్సవం,కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పెద్దలు తెలియజేశారు. గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, డి.ఆర్. విజయ్ కుమార్, రాజారెడ్డి, డి.ఆర్. శ్రీధర్,కిష్టన్న, ధరూర్ శ్యామ్,వెంకటేష్ నాయుడు, శ్రీకాంత్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి, చిరు,జంగం రాజు, హనుమాన్ భక్త బృందం, గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## అందరిపైనా ఆంజనేయ స్వామి కటాక్షం ఉండాలి - ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** అందరిపైనా ఆంజనేయ స్వామి కృపా కటాక్షం ఉండాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని అప్పన్నపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం లో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలమూరు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎంతో పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు గుండా మనోహర్, శివశంకర్, రామాంజనేయులు , హరిబాబు , రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని నీలహళ్లి గ్రామ సమీపాన ఉన్న శ్రీ రామాలయ దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా దేవస్థాన పీఠాధిపతి కర్నూల్ గోవింద రెడ్డి గురూజీ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి నిర్వహించారు ముందుగా హనుమంతుని విగ్రహనికి పట్టు వస్త్రాలు ధరించి పూలమాల అలంకరణ చేశారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు శివరాజు, రామాంజనేయులు తోపాటు నవీన్, ఈరన్న, పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో హనుమాన్ జయంతిని శనివారం నాడు ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయం దగ్గర స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం హిందూ వాహిని ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో శనివారం రాత్రి 8గంటలకు హనుమాన్ శోభాయాత్ర మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం ముందు నుండి ఘనంగా ప్రారంభమైంది, ఈ కార్యక్రమంలో నాయకులు,యువకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాలయంలోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేవాలయంలోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 10 నుండి 12 వరకు మూడు రోజులపాటు శ్రీ లక్ష్మీ హరిహర రుద్రహోమం, లక్ష తమలపాత్ర అర్చన కార్యక్రమాలను దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చివరి రోజైన శనివారం కార్యక్రమానికి ఎమ్మెల్యే నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ వేరు వేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఫుడ్ కమిషన్ చైర్మన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ లకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథులను దేవస్థాన కమిటీ సభ్యులు శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## హనుమాన్ విజయోత్సవం శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని హనుమంతుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి శోభాయాత్ర ను ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు. తెలియజేశాడు. ఆ హనుమంతుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గం లోని ప్రజలందరూ రైతులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి పూడూరు కృష్ణ, నాయకులు గోవిందు, రామకృష్ణ శెట్టి,సుధాకర్, ప్రభాకర్ గౌడ్, గంట రమేష్, రామాంజనేయులు, కొత్త గణేష్, నర్సింహులు, యం.కె ప్రవీణ్, హిందూ బంధువులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్

**గద్వాల మేజర్ న్యూస్:** హనుమాన్ జయంతి ఉత్సవాలు గద్వాల జిల్లా కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. హనుమాన్ నామస్మరణతో గద్వాల పట్టణ పుర వీధులు మార్మోగాయి. పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయం నుంచి హనుమాన్ శోభాయాత్ర నిర్వహించిన యాత్రలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ హనుమాన్ విగ్రహా ఊరేగిస్తూ ర్యాలీ పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై హనుమాన్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు ర్యాలీలో యువత హనుమాన్ జెండాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, అయా మండల సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

### - చింతల ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని చింతల్ హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బందోబస్తు ఏర్పాటును పరిశీలించి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో హనుమాన్ జయంతి శోభాయాత్రలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని అందుకు పోలీసు శాఖ నుండి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కచ్చితంగా వాలంటీర్స్ ఏర్పాటు చేసుకుని ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ముందుగా జిల్లా పరిధిలో ఎక్కడ శోభయాత్ర ఊరేగింపు చేస్తున్నారు పోలీస్ పర్మిషన్, (సమాచారం) తో నిర్వహించుకోవాలని అందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పెద్దలు, చిన్న పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పెద్ద సౌండ్ వచ్చే డీజే లను అనుమతించేది లేదని లౌడ్ స్పీకర్లను, బ్యాండ్, డోలు లను, సంప్రదాయ నృత్యాలు ఉపయోగించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. అలాగే సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ పోస్టులు చేయరాదని ఎవరికి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే తప్పనిసరిగా సంబంధిత లోకల్ పోలీసులకు, డయల్100 కి సమాచారం ఇవ్వాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో ఒక సమాచారని షేర్ చేసే ముందు జాగ్రత్తగా షేర్ చేయాలని సూచించారు. ప్రస్తుతం కొత్త టెక్నాలజీ ఉన్నందున కొంతమంది కావాలని ముఖాలను మార్చి తప్పుడు పోస్టులు సృష్టిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని అలాంటి వారిపై పూర్తిస్థాయిలో జిల్లా స్థాయిలో సోషల్ మీడియా కంప్లైంట్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి వ్యక్తుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభయాత్రలో ఎలాంటి అలజడి సృష్టించాలని చూసిన అట్టి వ్యక్తులు ఎలాంటి వారైనా చట్ట ప్రకారం పక్కా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు బాధ్యులుగా ఉత్సవ కమిటీ సభ్యులు ఉంటారని తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు పోలీస్ వారి పూర్తి సహకారం ఉంటుందని మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాయిధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సిసిఎస్ సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, గోపాల్పేట ఎస్సై, నరేష్, వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. వివిధ మండలాల విశ్వవిందు పరిషత్, బజరంగ్, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
13 ఏప్రిల్ 2025

## శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటను ఆవిష్కరించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రానికి చెందిన కె.నాగరాణి రచించి, దర్శకత్వం వహించిన శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటను హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నారాయణపేటలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి లాంఛనంగా పాటను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చక్కని ఆధ్యాత్మిక కథతో రూపుదిద్దుకున్న శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటను యూట్యూబ్ ద్వారా ప్రతిఒక్కరూ చూసి ఆదరించాలని ప్రేక్షకులను కోరారు. నారాయణపేటకు చెందిన పేద కళాకారుని కె.నాగరాణి రచించి, దర్శకత్వం వహించిన శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటకు భీష్మరాజ్ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పేద కళాకారులను ప్రోత్సహించేందుకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్ గౌడ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్, గోపాల్, శివరాజ్, వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య జడ్పీ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం భగవాన్ రెడ్డి



**చారకొండ: మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందుతుందని జడ్పీ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం భగవాన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో కలిసి జీహెచ్ఎం భగవాన్ రెడ్డి ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి వారికి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన, మధ్యాహ్నం భోజనంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. 2025-26 సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని అన్నారు. అంతకముందు మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కలల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమలాకర్ రావు, రాజేందర్ రెడ్డి, బాలోజీ, రామకృష్ణ, రామబిక్షమయ్య, డాక్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్.



**అమరచింత, మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వార పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్ డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల పరిధిలోని కొంకనివాని పల్లెలో ఉపాధి కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో ప్రభుత్వం ఏమాత్రం కనీస వసతులను కల్పించడం లేదని ఆందోళన చెందారు. పని ప్రదేశంలో కూలీలకు మంచినీళ్లు వసతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వేసవికాలంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆయన కోరారు. కూలీలకు ప్రతివారం పే స్లిప్పులు అందజేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు భూములేని జాబు కార్డు కలిగిన కుటుంబాల అందరికీ పథకాన్ని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏడాదిలో కనీసం 20 రోజులు పని చేయాలని నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కూలీలకు టెంట్ల సౌకర్యం కల్పించాలని, కూలీలకు గడ్డపారలు, తట్ట, బుట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధిలో కొలతల పద్ధతి రద్దుచేసి రోజుకూలి 600 రూపాయల ప్రకారం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. గత ఏడాది చేసిన పనులకు పెండింగ్లో ఉన్నటువంటి కూలీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శంకర్, కూలీలు ఆదినారాయణ, చెన్నప్ప, సుజాత, జమున, సరళ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ కు 130 కోట్లు నిధులు విడుదల చెయ్యండి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కు డిమాండ్ చేసిన గిరిజన విద్యార్థి సేవా సంఘం**

**- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు రామావత్ రవి రాథోడ్**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 150 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లలో బాస్ 25వేల మంది విద్యార్థులు చదువుతున్నారు దళిత-గిరిజన ఎస్సీ,ఎస్టీ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ట్యూషన్ ఫీజు మరియు మెస్ ఫీజు, వసతి గృహం ఫీజు తక్షణం చెల్లించాలని గిరిజన విద్యార్థి సేవా సంఘం అధ్యక్షులు రమావత్ రవి రాథోడ్ డిమాండ్ శనివారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ నిధులను తక్షణం విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం.కార్పొరేట్ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం గత 25 సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం పేరుతో జిల్లాల్లో ఎంపిక చేసిన కార్పొరేట్ పాఠశాలల్లో ఉచితంగా చదువు మరియు భోజనం మరియు వసతి గృహము ఉచితంగా అందించే పథకం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్. దీనివలనా ఇప్పటివరకు వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి, ఉద్యోగ అవకాశాలు పొందారు. ఇటువంటి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చి రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నది. గత ఏడాదిన్నర కాలంగా ప్రైవేటు పాఠశాలలకు ట్యూషన్ ఫీజు మెస్ ఫీజు , వసతి గ్రామ్ ఫీజు స్కాలర్ షిప్ రూపంలో బకాయి పడ్డ 130 కోట్లు విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నదన్నారు. ఈ పథకం రద్దు అయితే ఎస్సీ,ఎస్టీ పిల్లలకు తీవ్ర నష్టం జరుగుతుంది. దళిత - గిరిజన సంఘాలు స్పందించి ఉద్యమంను ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా జీవీఎస్ ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రామావత్ రవి రాథోడ్ అన్నారు.

## పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి : పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన శనివారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో వందమంది పెన్షనర్స్ పాల్గొని, వారికి గల సమస్యలను చర్చించి వాటిని ప్రభుత్వం పరిష్కరించాలని అధ్యక్షుడు బి.గోపాలం అన్నారు.ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ... రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, పెన్షనర్స్ దాచుకున్న డబ్బులు రాక చాలామంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారు అప్పులు చేసి తమ పిల్లల పెళ్లిళ్లు చేయడం, ఇంటి నిర్మాణాలు చేసుకోవడం జరిగిందని ,చేసినప్పులను చెల్లించలేక సతమతమవుతూ అనారోగ్య పాలవుతున్నారని, ప్రభుత్వము వారికి రావలసిన బెనిఫిట్స్ వెంటనే అందించాలని,వారు అన్నారు.కేంద్ర ప్రభుత్వం లోకసభలో ఒక చట్టం తీసుకురావడం దాని ప్రకారం పెన్షనర్స్ కు ఇక మీదట ఎలాంటి జీతభత్యాలు పెరగవని, చట్టం ద్వారా పెన్షనర్స్ కు అన్యాయం జరుగుతుందని, ఆ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఒక తీర్మానం చేయడం జరిగింది. రాబోవు రోజుల్లో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ధర్నాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పెన్షనర్స్ కు రావలసిన డిఏలు నగదు రూపంలో చెల్లించాలని,అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సిద్ధి లింగయ్య, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్యప్రకాష్, కిష్టయ్య గౌడ్ ,మల్లికార్జున్, జనార్ధన్, సురేందర్, నారాయణరెడ్డి, రాములు, నరసయ్య, తులసప్ప ,సిద్ధి రాములు, తిప్పారెడ్డి ,వంద మంది సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతి నివాళులు అర్పించిన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, పలువురు నాయకులు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని జాజాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంతటి బాలస్వామి గౌడ్ ఇటివల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. శనివారం విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి వెళ్లి బాలస్వామి గౌడ్ భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కేవిఎన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడిగా, సర్పంచ్ గా ఎదిగి గ్రామానికి సేవలందించిగ్రామప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. బాలస్వామి గౌడ్ అకాల మరణం కుటుంబ సభ్యులకు, పార్టీకి తీరని లోటని అన్నారు. బాలస్వామి గౌడ్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా హై కోర్టు అడ్వకేట్ ఎద్దుల తిరుపతి గౌడ్, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ యద్మ సత్యం, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి. ఆంజనేయులు, సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, సీపీఎం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి, మాజీ సర్పంచులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిలుకర సైదులు , సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ వెంకటమ్మ చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు. కొండల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎం. వెంకట్ రెడ్డి,ఎద్దుల శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు, గౌడ సంఘం నాయకులు బాలస్వామి గౌడ్ భౌతికాయం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్ ఫోరమ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గా జి.రవికుమార్.

**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్.**



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలానికి చెందిన జి.రవికుమార్ .సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్ ఫోరమ్ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు.ఈ మేరకు శనివారంనాడు తేది 12/04/2025 రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా జి.రవికుమార్ మాట్లాడుతూ... ప్రతి సామాన్యుడుకి సమాచార హక్కు చట్టం ఒక బ్రహ్మాస్త్రం అన్నారు.సమాచార హక్కు చట్టం (%=×%) సామాన్యులకు ప్రభుత్వ అధికారుల నుంచి సమాచారం పొందేందుకు ఈ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో తెలుసుకునే హక్కును పొందవచ్చు అన్ని తెలిపారు.ప్రజలు కోరిన సమాచారాన్ని సంబంధిత అధికారులు 30 రోజుల్లోపు అందించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని,ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత,జవాబుదారితనం సాధ్యమన్నారు.తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకోవాలి

**- విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులుడాక్టర్ రాంబాబు**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆదర్శంప్రాయుడు శ్రీరాముడు ప్రతి ఒక్కరు శ్రీరామున్ని ఆదర్శంగతిసుకొవలని సత్యం దర్మం త్యాగంలో శ్రీరాముని సాటి లేరని రామానామం అత్యంత పవిత్ర మైనదని రామనామం మొక్షానికి మార్గమని ప్రతి ఇంట్లో హనుమాన్ చాలీసా పఠనం చెయడం అలవర్చుకోవాలని దేశం రాష్ట్రం జిల్లా మండలం పట్టణం ఊరు వాడ తోపాటు సమాజాన్ని కాపాడు కోవాలని మహిళలు ముందుకు వచ్చి దార్మిక కార్యక్రమాలలో పాల్గొనలని విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు పిలుపు నిచ్చారు సాయి విజయ కాలనీ లోగల ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ గీత విశ్వ నాథ్ స్వగృహం లో విహెచ్ పి ఆధ్వర్యంలో నిర్వహించిన రామోత్సవ కార్యక్రమం ముగింపు మహొత్సవ కార్యక్రమంవైభవంగా నిర్వహించారు అంకు ముందు సీతారాముల చిత్ర పటానికి భజన సంకీర్తనలతో పూజలునిర్వహించి హనుమాన్ చాలీసా పఠనం తోపాటు ప్రసాద వితరణ చేశారు ఇకార్యక్రమం లో సురేఖరాంబాబు శ్యామల వెంకట్రామరెడ్డి అన్నపూర్ణ శివరాజ్ అడ్వాకెట్ బాలమణి విజయలక్ష్మి నాగమ్మ శ్రావణి రజిత లక్ష్మి విజయ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నారాయణపేటలో విద్యుత్ అంతరాయం ఉదయం 8 నుండి 12 గంటల వరకు.

**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం పన్నేండు గంటల వరకు పట్టణంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహేష్ గౌడ్ తెలిపారు. ఇటీవల ఈదురు గాలులు వీస్తుండటంతో స్థానిక సివిల్ బహార్ పేట , దన్ గడ్డ, పరిమళాపురం, యాద్గీర్ రోడ్డు శాంతి నగర్ ప్రాంతంలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కోమ్మలను తోలగించనున్నందున ఈ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. కావున నారాయణపేట పట్టణం లో ఉన్న సివిల్ లైన్, చిన్నపిల్లల దవఖాన, యాద్గీర్ రోడ్డు , సత్యసాయి, వీ.ఐ.పి. ఫీడర్ లకు పై ఉన్న విద్యుత్ వినియోగదారులు ఈ విద్యుత్ అంతరాయనికి సహకరించాలని ఏఈ కోరారు.

## కాకర్ల భీమయ్యకు సన్మానం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా నారాయణపేట పట్టణంలో ఉసిర్ల ఆంజనేయస్వామి టెంపుల్ కమిటీ సభ్యులు శనివారం కాకర్ల భీమయ్య కి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరఫ్ నాగరాజు మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు ఉసిర్ల కిష్టప్పగారు కృష్ణ గుట్ట మీది నరేష్ గుట్ట మీది కిష్టప్ప జంగిటి శ్రీనివాస్ లక్ష్మణ్ కృష్ణ ఉసిర్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు



**దామరగిద్ద మేజర్న్యూస్:** దామరగిద్ద మండల పరిధిలోని గ(ట్రెడ్డి పల్లి గ్రామంలో శనివారంహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జోషి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాంరెడ్డి,సాయిరెడ్డి, వెంకటేష్ యాదవ్,మహేష్ యాదవ్ ,జైపాల్ రెడ్డి మహి తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాల కు బీరువా అందేసిన డి సుధీర్ కుమార్ రావ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలకు గున్ముకుల మాజీ ఎంపీటీసీ డీ.సుధీర్ కుమార్ రావు బీరువా అందజేశారు. సుధీరకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులు మంచిగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో యంనోనిపల్లి మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాసులు, ధన్వాడ బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ డీ మల్లేష్ గౌడ్, బీసీ నాయకులు వడ్ల శాంతి కూమార్, మైనారిటీ నాయకులు నాసర్ ,బీఆర్ఎస్ యువజన నాయకులు ఇర్ఫాన్,ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్న్యూస్:** ఇదిగానిపల్లి గ్రామపంచాయతీలో రామని వెంకటయ్య కూతురు భవాని వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమన్యు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## గాయపడిన యువకునికి ఆర్థిక సాయం అందించిన. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పిల్లి శ్రీను ముదిరాజ్. ఇటీవల బైక్ యాక్సిడెంట్లో కాలు. చేయికి తీవ్ర గాయాలయి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ శనివారం ప్రమాదంలో గాయపడిన పిల్లి శ్రీను ముదిరాజ్. పరామర్శించి ధైర్యంగా ఉండాలని వ్యక్తిగతంగా 5000. రూపాయల ఆర్థిక సాయం అంద చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు. నాయకులకు ఎవరు ఇబ్బంది పడొద్దు అని ఆపద సమయంలో పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారూ . ఆయన వెంట.మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి. మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నిరంజన్ మాజీ సర్పంచ్ తిరుమలరావు. యూత్ వింగ్ అధ్యక్షులు జంగిల్ యాదగిరి. పోలే అశోక్. టిఆర్ఎస్ నాయకులు జోగయ్య. శేఖర్. ఈదులపల్లి శ్రీనివాసులు. గణేష్. శ్రీను. హనుమంతు. గంగాధర్. కిషన్. శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...



**వెల్దండ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి కుమారుడు. అల్వాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంతో ఉండాలని ఆయన సూచించారు. ఆయన వెంట. మిరియాల శ్రీనివాస్ రెడ్డి. పంతుల నాయక్. చంద్రశేఖర్. శీను నాయక్. కొండల్ యాదవ్. రమేష్ నాయక్. దేవీలాల్. లక్ష్మణ్. జయరాం. తదితరులు ఉన్నారు.

## చలో అంబేద్కర్ జాతర

**గుండుమాల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 16 వ తేదీన నారాయణపేట జిల్లాలో కేంద్రంలో జరగబోయే అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని కొడంగల్ నియోజికవర్గ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి గౌరగాళ్ళ కృష్ణ మౌర్య పిలుపునిచ్చారు శనివారం గుండుమాల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తెలిపారు అనంతరం అంబేద్కర్ జాతర కరపత్రాలు విడుదల చేశారు . కార్యక్రమంలో రామకృష్ణ వెంకటరామిరెడ్డి శివన్న వెంకటేష్ తిరుమలయ్య వెంకటములు తదితరులు పాల్గోన్నారు.

## అకాల వర్షంతో నేలకొరిగిన వరి పైరు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే వరకు భద్రం లేకుండా పోతుంది ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదని రైతులు వ్యాపోతున్నారు గత రాత్రి కురిసిన అకాల వర్షం ఈదురుగాళ్లకు ఏ పుగా పెరిగిన వరి పంట నేలకొరిగింది ఇంకో 15 రోజులు అయితే పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షంతో పంట నేలకు ఒరగడంతో పంట నష్టం సంభవించిందని ఆవేదన వ్యక్తంచేశారు ఈ ఏడాది యాసంగి లో వరి పంటలకు తెగుళ్ల సోకి సరైన పంట రాలేదని అకాల వర్షంతో నెలకు వరగడంతో ఇంకా నష్టపోయే పరిస్థితి వచ్చిందని రైతులు తెలిపారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది. డీసీసీ ప్రధాన కార్యదర్శి బాలరాజు



**చారకొండ: మేజర్ న్యూస్ :** సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని డీసీసీ ప్రధాన కార్యదర్శి పాలది బాలరాజు అన్నారు. మండలంలోని జూపల్లి గ్రామానికి చెం దిన సురేష్, జంగమ్మ ఇటివల ఆనారోగ్యానికి గురై హైదరబాద్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. సీఎంఆర్ఎఫ్ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడంతో కల్వకుర్తి ఎమె మ్మల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సురేష్కు రూ.60 వేలు, జంగమ్మకు రూ.25 వేలు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచ్ పాలది మల్లేశ్వరి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పాలది బాలరాజు లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు చాంద్ పా, కడారి జంగయ్య, ఆర్గంటి సంజీవ, మండల మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ చింతకుంట్ల సైదులు, గిరియాదవ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంపు కార్యాలయంలో కేటిదొడ్డి మండలంలోని పలు గ్రామాలకు చెందిన సిఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులైన చింతలకుంట విజయ్ కుమార్ 32,500/- యర్సన్ దొడ్డి మల్లేష్ 20,000/- ఇర్కిచేడు మంజుల 18,900 నందిన్నె షాహిద్ 6500 చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత,మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. తో కలిసి అందజేశారు. అనంతరం సరిత మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాతపాలెం ఆనంద్ గౌడ్, మహానంది రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు, నరేష్, రంగస్వామి,కృష్ణయ్య గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,దౌదర్ పల్లి గోపాల్ వర్మ,వెంకటస్వామి గౌడ్ అరగిద్ద బాలకృష్ణ నాయుడు, యర్సన్ దొడ్డి గోవింద్, ఆంజనేయులు, రాఘవేంద్ర, మహదేవ్,జంబయ్య,డికే సాయన్న,రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన గద్వాల్ తాలూకా వాల్మీకి సేవ సంఘం అధ్యక్షులు చిన్నపాడు ఆంజనేయులు



**గద్వాల మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గం గడ్డంపల్లి గ్రామంలో జరిగిన నూతన వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,వాల్మీకి మహర్షికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ధరూరు మండల అధ్యక్షుడు చింతరేవుల సురేష్ తాలుక కార్యవర్గ సభ్యుడు సాతర్ల నాగరాజు పారుచర్ల వాల్మీకి నాయకులు ఆంజనేయులు మరియు తాలూకా సెక్రటరీ సుంకులమ్మ మెట్టు శంకర్ మరియు గడ్డంపల్లిగ్రామ వాల్మీకి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రంలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం లోని గాంధీ నగర్ అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, చిరుధాన్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాల వల్ల ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు పిల్లలకు చిరు ధాన్యాలను ఆహారం గా తీసుకోవాలని చెప్పారు అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే పోషక ఆహారాలను పిల్లల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జ్యోతి, లక్ష్మి, విజయభారతి, శారద మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 2 లక్ష రూపాయల ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండల కేంద్రానికి చెందిన టి.తిమ్మప్ప తండ్రి టి.తుగుర్ ఈరన్న మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.

## మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూర్ ఓల్డ్ బ్రహ్మారెడ్డి ఆసుపత్రి భవనంలో శనివారం ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు పరమేష్, నల్లగొండ్ల శ్రీనివాసులు, రహెమతుల్లా, మహమూద్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో మహిళ అభివృద్ధిలో భాగంగా నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటుగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం శిక్షణార్థులకు టైలరింగ్ కు అవసరమైన మెటీరియల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ మెర్సి ఇండియా ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ పౌలు, హెల్త్ వర్కర్లు సత్యమ్మ, కళావతి, జయమ్మ, నిర్మల, ప్రమీల, లక్ష్మి , సత్యమ్మ, వెంకటేశ్వరమ్మ, అంజమ్మ, కాంగ్రెస్ నాయకులు సాయికుమార్, గణేష్, పాష, రాములు, వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం, విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, సరిత



**ధరూర్ మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని శ్రీ కొండేటి ఆంజనేయస్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం, ధ్వజస్తంభం, నవగ్రహ, వినాయక, శివ లింగ ప్రతిష్ఠ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత హాజరై స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు అతిథులను సన్మానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.అర్.శ్రీధర్, పటేల్ శ్రీనివాసులు,బరాస ఆంజనేయులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, మాచర్ల వెంకటస్వామి గౌడ్, గుడ్డందొడ్డి నర్సింహులు, దౌదర్ పల్లి గోపాల్ వర్మ, బాలకృష్ణ నాయుడు, అంగడి ఆంజనేయులు, కపట్రాల వెంకట్రాములు, ఓబులోనిపల్లి పరుశరాముడు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,రాజారెడ్డి, అనంతపురం రాముడు, రహీం, జంగిలప్ప, అయ్యప్ప, నాగేంద్ర ఉన్నారు.

## చెరువులో మునిగి వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామ శివారులోని చెరువులో ఏర్పుల శ్రీశైలం 35 సంవత్సరాలు అనే వ్యక్తి నీటిలో మునిగి మృతి చెందినట్లు ఏ ఎస్ ఐ రాములు తెలిపారు మృతుడి పిల్లలకు ఈత నేర్పించాలని చెరువు దగ్గరికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు చేస్తున్నారు

# ప్రమాదాలు అధికం.. సూచికలు శూన్యం...

### - ఎన్ని ప్రమాదాలు జరిగిన పట్టించుకోని అధికారులు - ప్రజల ప్రాణాలంటే లెక్కేలేదు







**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రధాన రహదారులు రక్తమోడుతున్నాయి. నిత్యం ఏదో ఒక రహదారి మీద ప్రమాదం జరిగి ప్రాణాలు పోతున్నాయి. అనేక మంది క్షతగాత్రులవుతున్నారు. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం చోద్యం చూస్తు నివారణ చర్యలు తీసుకోవడం లేదు. నారాయణపేట దామరగిద్ద రహదారి మీద ప్రమాదకరంగా ఉన్న మలుపులు ఈ రహదారులపై పెరిగిన ప్రమాదాలు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఆధికారులు నివారణ చర్యలు శూన్యమని చెప్పుకోవచ్చు దామరగిద్ద వెళ్ళు ప్రధాన రహదారి మీద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక లారీ నారాయణ పేట వైపు వస్తూ పట్టణ సమీపంలో చివరన ఉన్న రోడ్డు డివైడర్ దగ్గర మలుపులో ఏపుగా పెరిగిన చెట్ల మధ్యలో రోడ్డు కనిపించకపోవడంతో లారీ డివైడర్ ను ఢీకొని ఒక్కసారిగా వ్యవసాయ పొలంలో దూసుకు పోయి పల్టీలు కొడుతూ పడిపోయింది గత కొన్ని రోజుల క్రితం నారాయణపేట పట్టణంలోని మోసాట్ సుభాష్ చంద్రబోస్ కాలనీ కి చెందిన యువకుడు ఇదే మలుపులో ఇదే స్థలంలో డీసీఎంను ఢీకొని ప్రమోషత్తులో మరణించాడు. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయి. అజాగ్రత్త, అతివేగం వల్లే ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ రహదారి మీద తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో డేంజర్ స్పాట్‌లను గుర్తించడం గాలికి వదిలేశారు. కనీసం ప్రమాద సూచికలు కూడా ఏర్పాటు చేయలేదు. ప్రమాద నివారణ చర్యలు చేపడితేనె బాగుంటుంది అనుకుంటున్న ప్రయాణీకులు జిల్లా కేంద్రం కు అనుసంధానమైన ప్రధాన రహదారిపై ప్రమాదాల నివారణకు, కాంట్రాక్టు కంపెనీ, పోలీసు, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టార్ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డేంజర్ స్పాట్‌లుగా గుర్తించిన చోట సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అక్కడక్కడ వేగ నిర్ధారణ యంత్రాలు ఏర్పాటు చేసి.. అతివేగంగా వెళ్లే వాహనాలకు జరిమానాలు విధించాలి. రోడ్లపై పంట ఎండ బెట్టకుండా చర్యలు తీసుకోవాలి. గ్రామీణ రహదారుల్లో నిత్యం తనిఖీలు చేయాలి. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వాహనదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14 చివరి తేదీ

### - ఎం.పి.డి. ఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ,బి సి, మైనార్టీ ,ఈబీసీ యువత స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తులను సమర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న చివరి తేదీగా నిర్ణయించిందని, కావున ఏప్రిల్ 14 లోగా తమ దరఖాస్తులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటన లో తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, వ్యవసాయేతర పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 55 సంవత్సరాల వరకు వయస్సున్నవారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 వార్షిక ఆదాయం, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 2 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. ఈ పథకం కింద యూనిట్ పరిమితి 50 వేల నుండి 4 లక్షల వరకు ఉందని,50 వేల యూనిట్ కు దరఖాస్తు చేసుకున్న వారికి 100% సబ్సిడీ వస్తుందని, 50వేల ఒక రూపాయి నుండి లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ ఉంటుందని, 10% బ్యాంకు రుణం ఉంటుందని, లక్ష 1 రూపాయి నుండి 2 లక్షల రూపాయల వరకు 80% సబ్సిడీ, 20% బ్యాంకు రుణం ఉంటుందని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ,30% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. చిన్ననీటిపారుదల పథకాలకు 100% సబ్సిడీ ఉంటుందని ,అత్యంత దుర్భల సమూహాలకు లక్ష రూపాయలవరకు 90% సబ్సిడీ వస్తుందని ఆమె వెల్లడించారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, ఆయా యూనిట్లకు సంబంధించి ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్, సదరం ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్భల సమూహాలైతే అలాంటి ధృవపత్రం జత చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## హనుమాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం జాజాపూర్ లో వెలసిన జెట్టి హనుమాన్ ను శనివారం హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు కె.సత్య యాదవ్,బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెట్టి హనుమాన్ మహిమలు నిర్వచనీయమైనవని అన్నారు.భక్త జనాన్ని చూస్తే స్వామి మహిమలు చెప్పకనే అర్థం అవుతుందనీ అన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757